నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 22 ఆగస్టు 2025


# ఐయామ్ రెడీ..!

**కోదాడ లో విక్రయాలకు సిద్ధమైన వినాయక విగ్రహాలు**

**ఆధునిక డిజైన్లతో ఆకట్టుకునే విధంగా తయారీ**

**రూ.3 వేల నుంచి రూ.30 వేల వరకు ఉన్న ప్రతిమల ధరలు**

**ఇప్పటికీ అడ్వాన్సు ఇచ్చి వెళ్తున్న నిర్వాహకులు..**

**స్థానిక ఎన్నికల నేపథ్యంలో విగ్రహాలకు భారీ డిమాండ్**





**కోదాడ, ఆగస్టు 21(నినాదం):** హిందువులు వైభవంగా జరుపుకునే పండగల్లో వినాయక చవితి ఒకటి. ఏటా అనేక రూపాల్లో గణనాధుడు భక్తులను దర్శనమిస్తున్నారు. ప్రతీ ఏడాది ఊరూ, వాడల్లో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసి.. ఉత్సవాలు ఘనం నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది కూడా గణనాధుడి వేడుకలు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సిద్ధమవుతున్నారు. ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి ఉత్సాహం చూపుతున్నారు. అయితే ఇదే సమయంలో విగ్రహాల ధరల కూడా భారీగా పెరిగాయి. ఈ పెరిగిన ధరలు ఉత్సవాలకు భారం కానున్నాయి.

**ఆకాశాన్ని అంటుతున్న ధరలు..**

కోదాడ పట్టణంలో బొజ్జ గణపయ్య విగ్రహాల ధరలు ఈ ఏడాది ఆకాశాన్ని అంటుతున్నాయి. వినాయకుడి విగ్రహాల తయారీకి ఉపయోగించే ముడి సరకు ధరలు 50 నుంచి 60 శాతం మేరకు పెరిగాయి. విగ్రహాల తయారికి సంబంధించిన సామాగ్రిని వేరే ప్రాంతాల నుంచి తెచ్చుకోవాలన్నా రవాణా ఛార్జీలు డబుల్ అయ్యాయి. ఇదే సమయంలో కూలీల రేట్లు సైతం పెరిగాయి. దీంతో విగ్రహాల ధరల రేట్లు భారీగా పెరిగాయి. గతంలో వేరే రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలకు వసతి, ఆహారం పెట్టి రోజుకు రూ.500 నుంచి రూ.700 ఇచ్చేవారు. ఇప్పుడు అన్నింటితో పాటు రోజు వారీ కూలీ రూ.1000 నుంచి రూ.1200 ఇస్తామన్నా వచ్చే వారు లేరని వ్యాపారులు చెబుతున్నారు. ఈ ప్రభావాలన్ని విగ్రహాల తయారిపై పడింది. చాలా మంది 12,14 అడుగుల ఎత్తు విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. గతంలో 12 అడుగుల విగ్రహాలు ధర రూ.14 వేల నుంచి రూ.20 వేలలోపు లభించేవి. ఇప్పుడు అవే విగ్రహాలు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు పలుకుతున్నాయి. అదే 14 అడుగుల విగ్రహాల ధరలు గతంలో రూ.30 వేల నుంచి రూ.50 వేల లోపు ఉండేవి. ఇప్పుడు అవే విగ్రహాలు డిజైన్ బట్టి రూ.70 వేల నుంచి రూ. లక్ష వరకు పలుకుతున్నాయి. విగ్రహాల ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రజలు, ఉత్సవ కమిటీల నిర్వహాకులు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నారు. తక్కువ ధరకు లభించే మట్టి విగ్రహాలను ఏర్పాటు చేస్తే.. ఇటు ఖర్చు తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు కలుగుతుందనే ఆలోచనలో కొందరు ఉన్నారు.

**ఎన్నికల నేపథ్యంలో విగ్రహాలకు డిమాండ్.**

త్వరలో స్థానిక ఎన్నికలు జరుగుతూ ఉండడంతో గ్రామీణ ప్రాంతాలలో విగ్రహాల ఏర్పాటుకు పోటీ ఏర్పడునుంది. సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి పోటీలో నిలబడనున్న అన్ని పార్టీల నాయకులు విగ్రహాలు ఇప్పించేందుకు సిద్దమవుతున్నారు. యువతను ఆకర్షించేందుకు భారీ స్థాయిలలో ఖర్చు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. డబ్బులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలలో అనుకున్న రిజర్వేషన్ రాకపోతే ఎలా అనే సందిగ్ధంలో కూడా మరి కొంతమంది నాయకులు ఉన్నారు.గ్రామాలలో ఎక్కడ శాంతిభద్రతలకు వివాదం కలగకుండా పోలీసులు సైతం హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, పోలీసులు విధించిన నిబంధనలను పాటించాలని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు ఉంటాయంటూ పేర్కొంటున్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నెలకొన్న

# సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : సీపీఎం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ కు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి వెంకట రామయ్య సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతినగర్, నిజాంపేట్ ,బాచుపల్లి రెవెన్యూ డివిజన్లలో ఏర్పడిన స్థానిక సమస్యల పై సర్వే నిర్వహించి కమిషనర్ ను కలిసి తక్షణమే సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రగతి నగర్ మూడో డివిజన్ పరిధిలో ఐదు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నందువలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రగతి నగర్ లో బస్సు షెల్టర్లు లేకపోవడంతో మహిళలు, పిల్లలు, సామాన్య ప్రజానీకం బస్సుల కొరకు వర్షంలో తడుస్తూ, ఎండలో ఎండుతూ అనారోగ్యం పాలవుతున్నార న్నారు. తక్షణమే బస్సు షెల్టర్ ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రైనేజ్ పైప్ లైన్లు సైజు పెద్దవిగా మార్చి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లో పారిశుధ్య సమస్య పెద్ద ఎత్తున అపరిష్కృతంగా ఉండటం వల్ల స్థానికంగా ప్రజానీకం తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని వివరించారు. ట్రాన్స్ఫార్మర్స్ వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ప్రమాదాలను నివారించాలని కోరారు. రాజీవ్ గృహకల్ప లో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్ని రోడ్లు సిసి రోడ్లు వేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా చూడాలన్నారు. రాజీవ్ గృహ కల్ప నుండి డబల్ బెడ్ రూమ్ వైపు వెళ్లే దారిలో నాల మీద బ్రిడ్జి రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పూర్తి చేయాలన్నారు. బాచుపల్లి లో 18వ 19వ డివిజన్లలో అంబేద్కర్ కాలనీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు లేక ప్రజానీకం ఉపయోగించుకోవటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్మశాన వాటికలో విద్యుత్ సరఫరా, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, స్నానపు గదులు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్మశాన వాటిక కబ్జాకు గురికాకుండా కాంపౌండ్ వాల్ నిర్మించి గేటు నిర్మాణం చేయాలని కోరారు. రేణుక ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు శంకుస్థాపన చేశారు కానీ పని ప్రారంభించలేదని ప్రజలకు అసౌకర్యంగా ఉన్న ఈ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ బోరు మోటర్ రిపేరు చేయించి వెంటనే అంబేద్కర్ కాలనీ వాసులకు నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంబేద్కర్ కాలనీలోని ఎలక్ట్రిసిటీ పోల్ నంబర్లు 224, 2 25, 226 ఉన్న గల్లీలో సిసి రోడ్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాచుపల్లి మండల నాయకులు సంతోష్ ,ఎం. చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, స్థానిక సిపిఎం నాయకులు ఎన్ బాలాపీరు, వెంకటేశ్వరరావు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గాలి పోచమ్మ బస్తీలో అక్రమ నిర్మాణాలపై

# రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం

**జగద్గిరిగుట్ట సీఐ పోలీస్ బందోబస్తు మధ్య పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత.**

**గత మంగళవారం రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకపరిచడమే ఈ కూల్చివేతలా?**





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ దేవేంద్ర నగర్ లోని గాలి పోచమ్మ బస్తీలో వెలసిన అక్రమ నిర్మాణాలపై కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు చెందిన సర్వేనెంబర్ 307 లోని ప్రభుత్వ భూమి గాలి పోచమ్మ బస్తీలో కొందరు అక్రమంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి గదులు నిర్మించి అమాయక నిరుపేద ప్రజలకు అన్ని సొమ్ము చేసుకుంటున్నారని పలువురు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారి సుజాత చర్యలకు ఉపక్రమించారు. గత మంగళవారం కుత్బుల్లాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో కలిసి గాలి పోచమ్మ బస్తీలో అక్రమంగా వెలిసిన గదులు కూల్చివేతకు వెళ్లడంతో స్థానికులు రెవెన్యూ సిబ్బంది విధులకు ఆటంకం కల్పించి కూల్చివేతలు చేపట్టకుండా అడ్డుకున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో వెనుతిరిగి వెళ్లిన రెవెన్యూ అధికారులు పరిస్థితిని తహసిల్దార్ సుజాతకు వివరించడంతో జగద్గిరిగుట్ట సిఐ నరసింహ కు సమాచారం అందించి గాలి పోచమ్మ బస్తీలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలకు ఉపక్రమించారు. అందులో భాగంగా గురువారం ఉదయం జగద్గిరిగుట్ట సి ఐ నరసింహ తమ సిబ్బందితో కలిసి వెళ్లి రెవెన్యూ అధికారుల సమక్షంలో జెసిపి సహాయంతో సుమారు 15 అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ అక్రమాన్ని నిర్మాణాల కూల్చివేత సమయంలో స్థానికులెవరు విధులకు ఆటంకం కలిగించకుండా సిఐ నరసింహ స్థానికులకు అవగాహన కల్పించి తమ విధులకు ఆటంకపరచినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. స్థానికులు ఎవరు అక్రమ నిర్మాణాల కూల్చివేత పనులను అడ్డుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కూల్చివేతలు జరిపినట్లు పోలీసు వర్గాలు, రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

## అమ్మ స్మృతిలో

# వైకుంఠ రథం వితరణ



**చేవెళ్ల ఆగస్టు 21(నినాదం):** చేవెళ్ళ మండల పరిధిలో ని ముడిమ్యాల గ్రామా బిఆరెస్ నాయకుడు గోనె కరుణాకర్ రెడ్డి, అమ్మ, వినోద్ అమ్మ జ్ఞాపకార్థంగా. వైకుంఠ రథం ను గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. గ్రామానికి మా అమ్మ పేరుమీద వైకుంఠ రథనం అందించడం సంతోశ కరమని అన్నారు. గ్రామానికి మరిన్ని సేవలు అందించడా నికి ముందుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేరిల స్వర్ణలత(దర్శన్), మాజీ ఉప సర్పంచ్ ఆరిఫ్ మియా, బిఆర్ఎస ఉద్యమ నాయకుడు శేరిల రాజు, బిఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్ శేరిల శ్రీనివాస్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గోనె సుజాత (మాధవరెడ్డి), వార్డ్ సభ్యులు ఊరడి వెంకటేష్, బ్యాగరీ శివకుమార్,జుకంటి కృష్ణా, గోనె రామ్ రెడ్డి, గోనె మోహన్ రెడ్డి. గోనె నరేందర్ రెడ్డి,గోనె రాఘవేందర్ రెడ్డి, గోనె సాయి కిరణ్ రెడ్డి,ఊరడి రాములు, గౌడిచర్ల రవి,బీజేపీ ఉద్యమ నాయకుడు సూర్యాపేట మహేందర్ గౌడ్, సూర్యాపేట మహేందర్ గౌడ్, ఊరడి సురేష్, నాందరి రాములు,ఊరడి రజినీకాంత్,ఎర్రవల్లి లక్ష్మయ్య, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 8, 13 తేదీల్లో నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు

**సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు**

**రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్ చెరు**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 21 (నినాదం) :** సెప్టెంబర్ 8, 13 తేదీలలో పటాన్ చెరు నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పటాన్ చెరు పట్టణం వేదికగా నిలువబోతోందని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని మండల విద్యా అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పీఈటీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దశాబ్ద కాలంగా పటాన్చెరువు కేంద్రంగా నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను గౌరవిస్తూ గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన ప్రభుత్వ పాఠశాలల, సెప్టెంబర్ 13వ తేదీన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించే విధంగా గురు పూజోత్సవ వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా వేడుకలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ఉద్యమ ఉపాధ్యాయుని ఎంపిక చేసి సన్మానించ బోతున్నట్లు తెలిపారు. సమాజ గతిని నిర్ణయించడంలో గురువుల పాత్ర మరువలేనిదని అన్నారు. నవ సమాజ రూపకల్పనలో గురువులు మరింత కీలక పాత్ర పోషించాలని అన్నారు.

**సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో మండల స్థాయి క్రీడా పోటీలు**

సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ పోటీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతో పాటు. ప్రతి మండలానికి క్రీడల నిర్వహణ కోసం 30 వేల రూపాయల చొప్పున సొంత నిధులు అందిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్చెరును ఎంపిక చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉషారాణి కి విన్నవించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు,. ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లోని ప్రతి కాలనీలను శానిటైజ్ చేయించండి

**కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన సీపీఐ(ఎమ్ఎల్) మాస్ లైన్**




**జవహర్ నగర్ ఆగస్టు 21 (నినాదం ):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి కాలనీకి శానిటైజ్ చేయాలని సిపిఐ (ఎమ్ఎల్) మాస్ లైన్ మేడ్చల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్ .వసంతకు వినస పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జవహర్ నగర్ లో ఉన్న అన్ని బస్తీలలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయని కార్పొరేషన్ పరిధిలోని కాలనీలన్నీ మురికి గుంతలు ఏర్పడి దుర్వాసన వెదజల్లుతుందని డంపిం గ్ యార్డ్ మూలంగా చెత్త వాసనతో రోగాల బారిన పడుతున్నారని తక్షణమే అన్ని బస్తీలలో గుంతలు పూడ్చి తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ప్రజలు వర్షాకాలంలో ప్రబలే రోగాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పి ంచారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ వెంటనే తమ సిబ్బందితో గుంతలు పూడ్చి శానిటైజర్ చేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మేడ్చల్ డివిజన్ కార్యదర్శి వి.ప్రవీణ్, తెలంగాణ రాష్ట్ర నాయకులు గడ్డం సదానందం, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.స్వరూప, జిల్లా అధ్యక్షురాలు బి.లక్ష్మీబాయి, బండ యాదయ్య, జి.రాజేశ్వరి, రేణుక, రాణి, శ్రీనివాస్ చారి, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్‌కో

# కన్వీనర్‌గా పోతగాని గోపాల్ గౌడ్



**నాచారం, ఆగస్టు 21 ( నినాదం ) :** భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ పరిధిలో జరిగిన సమావేశంలో ఉప్పల్ కో-కన్వీనర్ గా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ని నియమిస్తున్నట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా కో-కన్వీనర్ గా నియమితులైన పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ నన్ను నమ్మి బాధ్యతను ఇచ్చిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కేంద్ర ప్రధాన కార్యదర్శి శశిదర్ రెడ్డి, కేంద్ర కమిటీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, పార్లమెంట్ కో - కన్వీనర్ రెవెళ్ల రాజు, ఉప్పల్ అసెంబ్లీ ఉత్సవ సమితి కన్వీనర్ చల్లా ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియచేస్తూ నాకు ఇచ్చిన భాద్యతను శ్రద్ధగా నిర్వహిస్తానని మన హిందూ సంప్రదాయాలను భావితరాలకు అందచేసేవిదంగా పనిచేస్తూ హిందూ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి మండపలో సనాతన ధర్మంలో హిందూ సాంప్రదాయలను ప్రతిభింభించేలా మండపాల నిర్వహణ మరియు ఆ గణనాదునికి పూజలు జరిగేలా చూస్తానని తెలియ చేసారు.

## 33వ డివిజన్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ఉట్టికొట్టే వేడుకను ప్రారంభించిన బిజెపి నాయకులు, మాజీ మేయర్ వై.సునీల్ రావు**



**కరీంనగర్, ఆగస్టు 21(నినాదం) :** కరీంనగర్ లోని 33వ డివిజన్ లో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడు కలలో ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు, మాజీ మేయర్ వై.సునీల్ రావు పాల్గొన్నారు. ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భగత్ నగర్ లోని అయ్య ప్ప గుడి వద్ద నిర్వహించిన ఉట్టి కొట్టే వేడు కలను.. శ్రీ కృష్ణుడి చిత్రపటం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం రంగు నీళ్లు చల్లుతూ యువకులను ఉత్సా హపరిచారు. విజేతలకు నగదు ప్రోత్సాహం అందిం చారు. ఆదర్శ యూత్ సభ్యులు మరియు కాలనీవాసు లు బాలు, నరేందర్, లట్టు, జితేందర్, మల్లేశం, అరి కిల్ల రాజు, దాసరి రమేష్, సంధ్యారాణి, సురేందర్, శ్రీనివాస్, విజయ్, పవన్ పాల్గొన్నారు.

## అనసూయమ్మ

# మృతి బాధాకరం



**కోదాడ,ఆగస్టు 21(నినాదం):** అనంతగిరి మండలం జర్నలిస్ట్ మాతృమూర్తి అనసూయమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. కోదాడ మండలం ఎర్రవరం గ్రామంలో వారి పార్థివ దేహానికి మండల ప్రధానకార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ తో కలిసి నివాళులు అర్పించారు.

## ఆకస్మిక తనిఖీలు చేసిన ఎంపీడీవో ఎన్.శ్రీనివాస్



**మల్హర్ ఆగస్టు 21 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం మల్లారం గ్రామంలో ఎంపీడీవో ఎన్. శ్రీనివాస్ బుధవారం ఉదయం గ్రామ పంచాయతీ పరిధిలోని. అంగన్వాడి సెంటర్ లు పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందివ్వాలని అంగన్వాడి టీచర్ కు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. పోలింగ్ కేంద్రా లుగా ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ మరియు ఎం పీ పీఎస్ పాఠశాల నందు మౌలిక వసతులను చూడడం జరిగింది, సబ్ సెంటర్ ను పరిశీలించి ఏ ఎన్ ఎం మరియు ఆశలతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామ పరిధిలో నిరంతరం అందుబాటులో ఉండాలని చెప్పడం జరిగింది, గ్రామపంచాయతీ పరిధిలో నిరంతరం సానిటేషన్ జరిగేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు యాదవ్ కు ఆదేశించడం జరిగింది. అదేవిధంగా వాటర్ ట్యాంకుల పరిసరాలు పరిశీలించి నిరంతరం శుభ్రంగా ఉంచాలని. నెలలో మూడు సార్లు వాటర్ ట్యాంక్ క్లీన్ చేయాలని తగు విలువైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారోబార్ జె.శ్రీకాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

